జాతిపితకు ఘన నివాళి

బడంగ్‌పేట, జనవరి30: అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గొప్ప మహనీయుడు గాంధీజీ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలోని చందన చెరువు కట్టపై ఉన్న గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీ వల్లనే దేశ ప్రజలకు విముక్తి కలిగిందన్నారు. కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కందుకూరు జడ్పీటీసీ జంగారెడ్డి, కార్పొరేటర్లు సిద్ధాల లావణ్య బీరప్ప, అనిల్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు అర్కల కామేశ్ రెడ్డి, రాజ్‌కుమార్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నాగోల్ చౌరస్తాలో..

మన్సూరాబాద్, జనవరి 30: నాగోల్ చౌరస్తాలో డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ ముఖ్య అతిథిగా హాజరై గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు సిద్ధాల ఐలయ్య, వస్పరి మల్లేశ్, కొండబత్తుల శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

నాగోల్ చౌరస్తాలో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హాజరై గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మంజులారెడ్డి, బుడ్డ సత్యనారాయణ, పుల్లయ్య, కళ్లెం నర్సింహారెడ్డి, భాస్కర్, చెరుకు చిరంజీవి, ముసుకు లోకేశ్, భాషా, సంజీవరెడ్డి, భూపాల్‌రెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

సైదాబాద్‌లో....

సైదాబాద్, జనవరి 30 : సైదాబాద్ రెడ్డి బస్తీలోని గాంధీజీ విగ్రహానికి మలక్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సైదాబాద్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి నివాళుల ర్పించారు. టీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ సింగ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు. సైదాబాద్ కాలనీలోని గాంధీ పార్క్‌లోని గాంధీ విగ్రహానికి సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాశ్‌చందర్జీ, బీజేపీ సీనియర్ నాయకులు కొత్తకాపు రవీందర్ రెడ్డి, సంరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్కేపురంలో...

ఆర్కేపురం, జనవరి 30 : నేటి తరం యువత గాంధీ చూపిన మార్గంలో ప్రయాణించాలని సామిజక సేవా వేత్త చిలుకా ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వాసవీ కాలనీలోని ఆధ్మాత్మిక కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో వాసవీ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్త, కార్యదర్శి ఐత అంజయ్యగుప్త, కోశాధికారి కృష్ణయ్య, కృష్ణమూర్తి, శ్రీనివాస్, శుభాకర్‌రావు, రామ్ కిషన్, సుబ్బారావు, శ్రీధర్, రామస్వామి, బసవరత్నం తదితరులు ఉన్నారు.


వాసవీకాలనీలో నివాళులర్పిస్తున్న పెండ్యాల నగేశ్, మురుకుంట్ల అరవింద్‌శర్మ

వాసవి కాలనీలో .. సత్యం, అహింసా మార్గాలే ఆయుధంగా స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుకు నడిపించిన మహోన్నత వ్యక్తి గాంధీ అని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ అన్నారు. వాసవీ కాలనీలోని గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధగోని వెంకటేశ్‌గౌడ్, గొడుగు శ్రీనివాస్‌ముదిరాజ్, ముప్పిడి లింగస్వామిగౌడ్, ముక్కాల మహేందర్‌రెడ్డి, కొండ్ర శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


నాగోల్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ



సైదాబాద్ రెడ్డిబస్తీలో నివాళులర్పిస్తున్న మలక్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి

గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న చంద్రశేఖర్‌గుప్త, ఉపేందర్‌రెడ్డి

ఇండోర్ గేమ్స్‌ను ప్రారంభిస్తున్న పద్మశ్రీ, మహిళా క్రికెటర్ మిథాలీరాజ్

ఆల్‌ఇండియా జీఎస్ఐ ఇండోర్ గేమ్స్ ప్రారంభం

మన్సూరాబాద్, జనవరి 30: నాగోల్ డివిజన్ పరిధి బండ్లగూడలోని వీ స్పోర్ట్స్ అకాడమీలో నిర్వహిస్తున్న 37వ ఆల్ ఇండియా జీఎస్ఐ ఇండోర్ గేమ్స్-2024 కార్యక్రమానికి పద్మశ్రీ, ప్రముఖ మహిళా క్రికెటర్ మిథాలీరాజ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు ఉద్యోగుల మధ్య స్నేహ సంబంధాలను కలిగిస్తాయని తెలిపారు. జీఎస్ఐ సంస్థకు చెందిన సుమారు 150 మంది క్రీడాకారులు ఇండోర్ గేమ్స్‌లో పాల్గొన్నారు. ఐదు విభాగాలు క్యారమ్స్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, బిడ్జ్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జీఎస్ఐ అదనపు డైరెక్టర్ జనరల్ సీహెచ్. వెంకటేశ్వర రావు, ఎల్‌పీ సింగ్, ఎస్. ఎన్. మహాపాత్రో, అన్షుమన్ ఆచార్య, కేవీ మారుతి, ఎంఎన్ ప్రవీణ్, సంజయ్‌చౌదరి, శ్రీనివాసులు, భూటియా, దొర తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలన అందరి బాధ్యత

ఆర్కేపురం, జనవరి 30 : కుష్టువ్యాధి నిర్మూలన అందరి బాధ్యత అని రంగారెడ్డి జిల్లా అదనపు వైద్య అధికారి డా.అరుణ, సరూర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారిణి డా.అర్చన అన్నారు. మంగళవారం సరూర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టువ్యాధి నిర్మూలన దినాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రఘు, డా.రఘు, అనితారాణి, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పురుషోత్తంరావు, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ..

మన్సూరాబాద్, జనవరి 30: నాగోల్ డివిజన్ పరిధి సాయినగర్‌కాలనీలోని యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం కుష్టు వ్యాధి నిర్మూలనపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో కార్పొరేటర్ చింతల అరుణ పాల్గొన్నారు. తీసుకోవల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఆమె అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిద్ధాల ఐలయ్య, వస్పరి మల్లేశ్, కొండబత్తుల శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, ఓం ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ అరుణ

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

వనస్థలిపురం, జనవరి 30 : డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. మంగళవారం సాగర్ ఎన్‌క్లేవ్ కాలనీలో ఆమె పర్యటించారు. నూతనంగా నిర్మించనున్న రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీల్లో విస్తృతంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. పనుల్లో నాణ్యతా లోపాలు ఉంటే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, స్వామిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, బస్వారెడ్డి, రామకృష్ణారెడ్డి, డేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మమత, రాంచందర్‌నాయక్, జానకిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ఎన్‌క్లేవ్ కాలనీలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సుజాత

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

ఎల్బీనగర్, జనవరి 30 : ఫణిగిరి కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహగుప్త అన్నారు. ఫణిగిరికాలనీలో తాగునీరు డ్రైనేజీ నీటి కాలుష్యంతో వస్తుందని స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ రంగా నర్సింమగుప్త అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రంగా నర్సింహగుప్త మాట్లాడుతూ కాలనీవాసుల తాగునీటి ఇబ్బందులను రెండు రోజుల్లో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కాలనీ సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, అధికారులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సేవలు అభినందనీయం

కందుకూరు. జనవరి 30 : సర్పంచ్ పదవీ కాలం ముగుస్తున్నందున వారికే అధికారం ఇవ్వాలని కొత్తూరు ఎంపీటీసీ బొక్క జ్యోతి నర్సింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యేక అధికారులతో గ్రామాలు కుంటుపడుతాయని పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో సర్పచ్ సాధమల్లారెడ్డి, పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారం శాశ్వతం కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాలనను ప్రత్యేక అధికారులకు ఇవ్వకుండా సర్పంచ్‌లకు అప్పగించాలని కోరారు. కరోనా సమయంలో సర్పంచ్‌లు చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్ల పద్మమ్మ, కో ఆప్షన్ మెంబర్ బొక్క బాల్‌రెడ్డి, వార్డు మెంబర్లు బొక్క హన్మంత్‌రెడ్డి, ఎండీ అజీజ్, బండారు సునీత, మర్రి శేఖర్‌రెడ్డి, వెంకటాచారి, మహేందర్, పసులకాడి సరిత, సామ మమత, బొక్క సువర్ణ, పంచాయతీ కార్యదర్శి శివ శంకర్, అంగన్‌వాడీ టీచరు తల్లోజు సరస్వతి, మంజుల, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎంపీటీసీ జ్యోతి నర్సింహారెడ్డి

ప్రశాంత్‌నగర్‌లో మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

వనస్థలిపురం, జనవరి 30 : కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఉన్న అన్ని సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామన్నారు. డ్రైనేజీ, మ్యాన్‌హోల్స్ కుంగి పోయాయని, పార్కులను అభివృద్ధి చేయాలని, యూజీడీ వ్యవస్థను మెరుగు పర్చాలని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీంతోపాటు మహిళా భవనాన్ని నిర్మించాలని కోరారు. అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, వేములయ్యగౌడ్, పీవీ రావు, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనాన్ని పరిరక్షించాలి

నర్సరీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట: చందన చెరువు కట్టపై మొక్కలు నాటి పచ్చదనం ఉట్టి పడే విధంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సూచించారు. మంగళవారం నర్సరీలను ఆమె పరిశీలించారు. చెరువు కట్టతో పాటు ఐలాండ్‌లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పరిరక్షించాలని అధికారులను ఆదేశించారు. గ్రీన్ బడ్జెట్‌లో భాగంగా ప్రత్యేక ఆకర్షణగా మొక్కలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొక్కలు పెంచడం వలన కాలుష్యం నియంత్రణ చేపట్టడానికి వీలుంటుందన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

హయత్‌నగర్, జనవరి 30: డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి సూచించారు. మంగళవారం హయత్‌నగర్ డివిజన్‌లోని పద్మాలయ కాలనీ, పరమేశ్వర కాలనీల్లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులు, వీరభద్ర కాలనీ, వర్దయ్య కాలనీల్లో జరుగుతున్న వరదనీటి కాలువ లెవల్స్ పనులను జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి పరిశీలించారు. జలమండలి మేనేజర్ రాజు, ఏఈ చంద్రశేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేశ్, నాయకులు బండారి భాస్కర్, ఎర్రవెల్లి సత్యనారాయణ, ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు

కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న గొర్రెల, మేకల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజ్ యాదవ్. చిత్రంలో ఆలయ ధర్మకర్తలు శ్రీనివాస్ యాదవ్, చాతిరి మధుసాగర్, మాజీ ధర్మకర్త చేగోని మల్లేశ్ గౌడ్ తదితరులు

– చంపాపేట, జనవరి 30

శ్రీపురం కాలనీ అధ్యక్షుడిగా ముత్యంరావు

వనస్థలిపురం, జనవరి 30 : శ్రీపురం కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడిగా రేటినేని ముత్యం రావు మూడోసారి ఎన్నికయ్యారు. మంగళవారం కాలనీలో నిర్వహించిన ఎన్నికల్లో ఆయనను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నల్లమాద నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడిగా రామ్‌రెడ్డి, దామోదర్‌రావు, కోశాధికారిగా పాండురంగం, సంయుక్త కార్యదర్శిగా అరవింద్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా సూర్యవర్ధన్, బాలకృష్ణ ఎన్నికయ్యారు.

మాదన్నపేట కుర్మసంఘం అధ్యక్షుడిగా సుధీర్

మాదన్నపేట, జనవరి 30: కుర్మగూడ డివిజన్ మాదన్నపేట కుర్మ సంఘం అధ్యక్షుడిగా తంగెళ్ల సుధీర్‌ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రాచూరి శ్రీకాంత్, కోశాధికారిగా సంబప్ప, సునీల్‌కుమార్, నర్రి విశ్వనాథ్, ఉపాధ్యక్షులుగా ఓంప్రకాశ్,అశోక్‌కుమార్, మురళి, సురేశ్, సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్రి సానీశ్, సలహాదారుడిగా రాచూరి మలేశ్, మొమ్మర మహేశ్, గోపాల్, పాండు, నవీన్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తాన్నారు.

యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

సైదాబాద్, జనవరి 30 : ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై యువత అవగాహన పెంచుకోవటం ద్వారానే తమ లక్ష్యాలను సాధిస్తారని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. మంగళవారం అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ మెస్‌లో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మల్టీ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రాం అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత నైపుణ్యం పెంచుకోవటానికే అవగాహన సదస్సును ఏర్పాటు చేశామని, శిక్షణకు ఎంపికైన విద్యార్థులకు నైపుణ్య మెలువకులను నేర్పించి, ఉపకార వేతానాలను అందిస్తామని తెలిపారు. ఈ మధ్య కాలంలో చాలా సంస్థలు యువతకు విదేశాల్లో మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామని నమ్మించి మోసాలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో అక్బర్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ మినాజుద్దీన్, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ అధికారులు, ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్టీ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

సైదాబాద్, జనవరి 30 : అజంపురా కలాడేరాలోని సలార్ ఈ మిల్లత్ ఉచిత టైలరింగ్ కేంద్రాన్ని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి టైలరింగ్ శిక్షణ ఎంతో గాను ఉపయోగపడుతుందని, ప్రతి మహిళా స్వయం శక్తితో ఉపాధి మార్గాలను ఎంచుకోవాలన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం సంతోషంగా ఉంటుందన్నారు. టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలందరికీ ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఫూల్‌బాగ్ ప్లేగ్రౌండ్‌లో కొనసాగుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను, అజంపురా చౌరస్తాలో కొనసాగుతున్న కొత్త క్లాక్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఎంఐఎం పార్టీ నాయకులు ఎస్.ఎం. అబ్రార్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గౌస్

కందుకూరు, జనవరి 30 : రెవెన్యూ ఎంప్లాయీస్ నాన్‌గెజిటెడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆర్‌డీవో కార్యాలయంలో పని చేస్తున్న మహ్మద్ గౌస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ఆర్‌డీవో సూరజ్ కుమార్ సన్మానించారు.

మార్చి 25 నుంచి సనాతన వేదాంత జ్ఞాన సభలు

స్వాములను సత్కరిస్తున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

మన్సూరాబాద్, జనవరి 30: నగరంలోని ఎస్‌పీఆర్ కన్వెన్షన్ హాల్‌లో మార్చి 25, 26, 27 తేదీల్లో 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు నిర్వహించనున్నారు. వేదాంత జ్ఞాన సభల పర్యవేక్షణ నిమిత్తం నగరానికి విచ్చేసిన శ్రీ వ్యాసాశ్రమ గురుపరంపర స్వాములను నాగోల్‌లోని తన క్యాంపు కార్యాలయానికి ఐవీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త ఆహ్వానించారు. వ్యాసాశ్రమ గురుపరంపర స్వాములను ఘనంగా సత్కరించారు. శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలను ఘనంగా నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. దయాకర్ గుప్త, పాండుగుప్త, లక్ష్మణ్‌గుప్త, ప్రకాష్‌గుప్త, శివకుమార్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

ట్రోఫీ సాధించిన విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపాల్ నాగ చంద్రిక

మలక్‌పేట, జనవరి 30: సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 26 నుంచి 28 వరకు జరిగిన సెకండ్ ఇంటర్నేషనల్ ఓపెన్ ఇన్విటేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్-2024 కరాటే పోటీల్లో దిల్‌సుఖ్‌నగర్ ఎస్ఆర్‌డీజీ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 22 మెడల్స్ (8 గోల్డ్, 4 సిల్వర్, 10 కాంస్య పతకాలు) సాధించినట్లు కరాటే మాస్టర్ సంపత్‌కుమార్ తెలిపారు. అండర్-13 బాయ్స్ విభాగంలో విద్యార్థులు క్రిష్, అంకిత్, శ్రేయాస్, స్లోక, సాయి కార్తీక్, ప్రణీత్, లోహిత్, సాత్విక్ బంగారు పతకాలు సాధించగా, మోక్షజ్ఞ, కార్తీక్, నరేన్, బాల రిషికేష్‌లు సిల్వర్ మెడల్స్ సాధించారని, మరో పదిమంది విద్యార్థులు కాంస్య పతకాలను సాధించినట్లు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ నాగ చంద్రిక, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కోతలు

సైదాబాద్, జనవరి 30 : విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డీఈఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ హరిహర క్షేత్రం ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, 11కేవీ ఎంసీ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ పల్టన్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు,11కేవీ హౌసింగ్ బోర్డు కాలనీ, 11కేవీ వాహేద్ నగర్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11కేవీ యాసిన్ జంగ్ మసీద్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, 11కేవీ మాతా కీ కిడికీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, 11కేవీ ధర్మవత్ కాలేజ్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ తెలిపారు.

పైపులైన్ పనులను పూర్తిచేస్తాం

మన్సూరాబాద్, జనవరి 30: కాలనీల్లో జరుగుతున్న యూజీడీ పైపులైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు భవిష్యత్తులో మురుగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. హయత్‌నగర్ పరిధి సీఎస్ఆర్‌కాలనీలో జరుగుతున్న యూజీడీ పైపులైన్ పనులను మంగళవారం కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నాడా లేదా అనే అంశాన్ని కాలనీవాసులు గమనించాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సత్తిపండు, ప్రధానకార్యదర్శి గుండెబోయిన లింగయ్యయాదవ్, కోశాధికారి పల్లె గోపాల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు ముత్యాల రాజశేఖర్‌రావు, ఉపాధ్యక్షుడు సుర్వి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.